క్లుప్తంగా

మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంటను కలసిన డాక్టర్స్ వింగ్ అధ్యక్షుడు


మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని కలసిన రమేష్, తదితరులు

అమడగూరు: వైఎస్సార్‌సీపీ డాక్టర్స్ వింగ్ జిల్లా అధ్యక్షుడు నక్కల రమేష్ గురువారం పుట్టపర్తిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. డాక్టర్స్ వింగ్ జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నక్కల చిన్నప్ప, జయప్ప, లక్ష్మీనారాయణ రెడ్డి, నాగరాజు, బొట్టుస్వామి, మీసాల నాగరాజు, ఉత్తప్ప, అన్సర్, నరసింహులు, గంగాధర, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

పుట్టపర్తి టౌన్: కొత్తచెరువు మండలం కేశాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో వైఎస్సార్‌సీపీ ఎస్ఆర్‌ఐ ముర్రెడ్డి గారి ఆదిశేషారెడ్డి తండ్రి, రిటైర్డ్ హిందీ పండిట్ నాగిరెడ్డి జ్ఞాపకార్థం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈనెల 28 నుంచి జనవరి 3వ తేదీ వరకూ వైద్య శిబిరం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. శంకర నేత్రాలయం కంటి వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని అవసరమైన వారికి ఆపరేషన్లు , అద్దాలు, మందులు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కేశాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్య శిబిరం ఉంటుందన్నారు. వివరాలకు 9515848485, 8088976512 నంబర్లను సంప్రదించాలన్నారు.

హామీలు నెరవేర్చాలని ధర్నా


ధర్నా నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

పుట్టపర్తి టౌన్: మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని, అందుకు సంబంధించిన జీఓను విడుదల చేయాలని సీఐటీయూ మున్సిపల్ కార్మికులు డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేపట్టారు. అనంతరం కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నాగార్జున, రామయ్య, నరశింహులు, పెద్దన్న గోవిందు, సాయి పాల్గొన్నారు.

అనుభవంలేని వారికి పదోన్నతి కల్పించడం సరికాదు

ధర్మవరం: ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో పని చేస్తున్న బోధనేతర సిబ్బందికి జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతి కల్పించడం సమంజసం కాదని స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అన్నం సుధాకర్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. పట్టణంలో గురువారం వారు మాట్లాడుతూ బోధనలో అవగాహన లేని వారికి పదోన్నతి కల్పిస్తే విద్యార్థులకు న్యాయం చేయలేరని తెలిపారు. కోర్టు కేసులను పరిష్కరిస్తూ అర్హత గల స్కూల్ అసిస్టెంట్‌లకు 30 శాతం జూనియర్ లెక్చరర్లుగా ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వంట సామగ్రి కోసం విరాళం

పుట్టపర్తి టౌన్: కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం వంట సామగ్రి కొనుగోలుకు వదాన్య ఫౌండేషన్ సభ్యులు రూ.20 వేలు అందజేశారు. ఈ మేరకు కళాశాల సిబ్బందికి చెక్కును అందించారు.

వేణుగోపాలస్వామికి పూజలు


వెన్నముద్దల వేణుగోపాలస్వామి

ధర్మవరం అర్బన్: పట్టణంలోని బ్రాహ్మణవీధిలోనున్న వెన్నముద్దల వేణుగోపాలస్వామి ఆలయంలో గురువారం ధనుర్మాసం సందర్భంగా పూజలు చేశారు. వేణుగోపాలస్వామికి ఉదయం, సాయంత్రం అభిషేకార్చనలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక పూలు, వస్త్రాలు, ఆభరణాలతో అలంకరించారు. విరాళాలు అందించిన దాతలను ఆలయ కమిటీ అధ్యక్షుడు శేషగిరిరావు, అర్చకులు సత్యనారాయణలు శాలువాలతో సన్మానించారు.

అద్దె భవనాలు.. తప్పని అవస్థలు

- ఆగిపోయిన భవనాల నిర్మాణాలు
- కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్న చిన్నారులు


తాడిమర్రిలోని ఎస్సీ కాలనీలో అద్దె భవనంలో ఉన్న చిన్నారులు


తాడిమర్రిలో అర్ధంతరంగా ఆగిపోయిన అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణం

తాడిమర్రి: నియోజకవర్గంలో చాలా అంగన్‌వాడీ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేవు. సొంత భవనాలు ఉండాల్సిన చోట అద్దె భవనాలు, అరకొర వసతులతో నిర్వహిస్తున్నారు. కొన్నిచోట్ల భవనాల నిర్మాణాలు అర్ధంతరంగా ఆగిపోయాయి. సౌకర్యాలు లేక చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు.

ధర్మవరం నియోజక వర్గంలో ధర్మవరం పట్టణం, ధర్మవరం మండల గ్రామాల్లో 230 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వాటిలో 154 అద్దె భవనాల్లో ఉండగా, 50 కేంద్రాలు ఉచితంగా ఇచ్చిన భవనాల్లో నిర్వహిస్తున్నారు. మరో 26 కేంద్రాలకు పక్కా భవనాలు ఉన్నాయి. 230 కేంద్రాల్లో 4,686 మంది చిన్నారులు ఉన్నారు. అలాగే బత్తలపల్లి మండలంలో 66 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా అద్దె గదుల్లో 18, ఉచితంగా 8, పక్కాభవనాలు కేంద్రాలకు 40 (సొంత భవనాలు) ఉన్నాయి. వాటిలో 2,158 మంది చిన్నారులు ఉన్నారు.

తాడిమర్రి మండలంలో 63 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా 14 కేంద్రాలు అద్దె భవనాలు, మరో 17 భవనాలు ఉచిత గదుల్లో, 32 పక్కా భవనాల్లో ఉన్నాయి. వాటిలో 1,845 మంది చిన్నారులు ఉన్నారు. ఇక ముదిగుబ్బ మండలంలో 104 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, 73 అద్దె భవనాలు, 14 ఉచిత భవనాలు, 17 కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయి. వాటిలో 3,133 మంది చిన్నారులు ఉన్నాయి. గత ప్రభుత్వంలో అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణానికి ఒక్కొక్కటి రూ.15 లక్షల ప్రకారం నాలుగు మండలాల్లో 35 కేంద్రాల నిర్మాణాలకు నిధులు విడుదల చేసింది. గత ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టర్లు కాకుండా అధికారులే అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం చేపట్టారు. ఇంతలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో నిధులు మంజూరు కాక అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం అర్ధంతరంగా ఆగిపోయింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిధులు విడుదల చేసి ఆగిపోయిన వాటిని పూర్తిగా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నిధులు విడుదల చేయాలి

ధర్మవరం నియోజకవర్గంలో అర్ధంతరంగా ఆగిపోయిన అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి నిధులు విడుదల చేయాలి. అద్దె భవనాల్లో అరకొర వసతులు, అసౌకర్యాల మధ్య చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నారుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలి.

– జీ.గోపాల్‌రెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్, తాడిమర్రి

ఉన్నతాధికారులకు నివేదిక పంపాం



ధర్మవరం నియోజకవర్గంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు సరిపడా వసతులు, సౌకర్యాలు కల్పించాం. పలు గ్రామాల్లో అర్ధంతరంగా ఆగిపోయిన అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలపై నివేదిక తయారు చేశాం. నిధులు మంజూరు కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

– సరస్వతి, సీడీపీఓ, బత్తలపల్లి

శ్మశాన వాటికకు స్థలం కేటాయించండి


మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ తహసీల్దార్ దేవేంద్రనాయక్

ఎన్పీకుంట: గూటిబైలు గ్రామంలో హిందువుల శ్మశాన వాటికకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని గ్రామస్తులు ఇన్‌చార్జ్ తహసీల్దార్ దేవేంద్రనాయక్‌కు వినతి పత్రం అందించారు. గ్రామంలో గురువారం తహసీల్దార్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. త్వరితగతిన ప్రభుత్వ భూమిని గుర్తించి శ్మశానానికి స్థలం కేటాయిస్తామని ఇన్‌చార్జ్ తహసీల్దార్ పేర్కొన్నారు. పంచాయతీ పరిధిలో వివిధ రెవెన్యూ సమస్యలకు సంబంధించి 8 అర్జీలు వచ్చాయని ఆయన తెలిపారు. ఫ్రీ సర్వీసెస్ కింద 10 మందికి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తక్షణమే మంజూరు చేసినట్లు తెలిపారు. సర్పంచ్ విష్ణుమూర్తి, మండల సర్వేయర్ జిలాని, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నల్లచెరువు: తలమర్లవాండ్లపల్లి సచివాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రవి నాయక్ ఆధ్వర్యంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యలు ఉన్న రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మీదేవి, మండల సర్వేయర్ చందన, వీఆర్‌ఓ శ్రీనివాసులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మార్మోగిన అయ్యప్ప నామస్మరణ


ధర్మవరంలో అయ్యప్పస్వామికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ధర్మవరం అర్బన్: కేశవనగర్‌లో అయ్యప్పస్వామి ఆలయంలో గురువారం అయ్యప్పస్వామి మండల పూజ నిర్వహించారు. గురుస్వామి పి.జె.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మండల పూజ భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు. అయ్యప్పస్వామి, కుమారస్వామి, వినాయకుడు విగ్రహాలను గంధంతో తయారు చేసి ప్రత్యేక పూజలు చేశారు. వేలాది మంది అయ్యప్ప మాలధారులు హాజరయ్యారు.

బాలగొండ వీరనారప్పకు డాక్టరేట్ ప్రదానం


అవార్డు అందుకుంటున్న వీరనారప్ప

బత్తలపల్లి: భాగవతంలోని మానవ సంబంధాలు–ప్రతిఫలనం అనే అంశంపై పరిశోధన చేసిన బాలగొండ వీరనారప్పకు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ అవార్డును ప్రదానం చేసింది. గురువారం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో అవార్డును అందుకున్నారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో తెలుగు, తులనాత్మక సాహిత్యశాఖలో ఆచార్య ఎన్ఆర్.సదాశివరెడ్డి పర్యవేక్షణలో వీరనారప్ప పరిశోధన చేశారు. ఇదిలా ఉండగా రాప్తాడు మండలం బండమీదపల్లికి చెందిన నారమ్మ, నారాయణస్వామి దంపతుల కుమారుడు వీరనారప్ప ఐదేళ్లుగా బత్తలపల్లిలో ఉంటున్నారు. ఈయన భార్య ఓ ప్రైవేట్ పాఠశాలలో టీచర్‌గా పని చేస్తున్నారు.

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం


ధర్మవరంలో ర్యాలీ చేస్తున్న సీపీఐ నాయకులు


కదిరిలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

ధర్మవరం: మతోన్మాద బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాటమయ్య, చేతి వృత్తిదారుల రాష్ట్ర కార్యదర్శి జింక చలపతి, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధులు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో సీపీఐ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాటమయ్య, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మధు సీపీఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గాంధీనగర్ రాఘవేంద్రస్వామి కళ్యాణ మండపం నుంచి గాంధీనగర్, ఎన్టీఆర్ సర్కిల్, కళాజ్యోతి, బస్టాండ్ దగ్గరున్న సీపీఐ కార్యాలయం వరకు ర్యాలీ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కుళ్లాయప్ప, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కమతం కాటమయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పోలా లక్ష్మినారాయణ, కార్యదర్శి వెంకటనారాయణ, గౌరవాధ్యక్షుడు వెంకటస్వామి, పట్టణ కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి రమణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు సకల రాజా, బత్తలపల్లి కార్యదర్శి వెంకటేష్, సన్న పెద్దన్న, నాగభూషణ,లక్ష్మీనారాయణ, దాసన్న, చౌడప్ప, మహిళా నాయకులు లలిత, నాగమ్మ, శ్రీధర్, బాలరంగయ్య, శ్రీనివాసులు, సురేష్, ఆదినారాయణ పాల్గొన్నారు.

తనకల్లు: స్థానిక అంబేడ్కర్ సర్కిల్ వద్ద సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. సీపీఐ మండల కన్వీనర్ రెడ్డెప్ప మాట్లాడారు. రైతు సంఘం నాయకులు చౌడప్ప యాదవ్, నాయకులు ఇక్బాల్, ఆనంద్, రవినాయక్, రవికుమార్, మల్లికార్జున, శ్రీనివాసులు, చలపతి, రెడ్డెప్ప, సుగుణమ్మ, అనసూయమ్మ, నాగరాజు పాల్గొన్నారు.

ఎన్పీకుంట: మండల కేంద్రంలో గురువారం సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. బస్టాండ్ కూడలి వద్ద సీపీఐ మండల కార్యదర్శి జి.రమణ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. జిల్లా గౌరవాధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, నాయకులు అమీర్, గంగులప్ప, ఆదిలక్ష్మమ్మ పాల్గొన్నారు.

కదిరి టౌన్: నూరేళ్లుగా సీపీఐ జనం గుండెల్లో మహోన్నత స్థానం సంపాదించుకుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని సీపీఐ కాలనీలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ అనంతరం కేక్‌కట్ చేశారు. నాయకులు మధునాయక్, మహేంద్ర, లియాకత్‌అలీ, పవన్, రమణ, శోభ భవాని, శాంతి, సుశీల, పార్వతి, శాంతమ్మ పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: సీపీఐ 100వ ఆవిర్భావ దినోత్సవాన్ని న్యామద్దెల గ్రామంలో గురువారం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల నేత ముత్యాలు, నాగరాజు మాట్లాడారు.

గాండ్లపెంట: రెక్కమాను గ్రామంలో గురువారం సీపీఐ మండల కార్యదర్శి ఆర్.శ్రీరాములునాయుడు ఆధ్వర్యంలో పార్టీ శత వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నాయకులు రెడ్డెప్ప, తిమ్మయ్యనాయుడు, రామాంజులు, వెంటప్ప,గంగాద్రి, సిద్దప్పనాయుడు, శంకర, బద్దునాయక్ పాల్గొన్నారు.

పోరాటాలు, త్యాగాలకు నిదర్శనం ఎర్రజెండా

బత్తలపల్లి: పోరాటాలు, త్యాగాలకు నిదర్శనం ఎర్ర జెండా అని సీపీఐ నేతలు అన్నారు. గురువారం మండల కేంద్రంలో మండల కార్యదర్శి బండల వెంకటేష్ ఆధ్వర్యంలో సీపీఐ శతవార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాటమయ్య, చేతివృత్తుదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జింకా చలపతి, ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు తదితరులు హాజరయ్యారు. రైతు సంఘం మండల అధ్యక్షులు రామకృష్ణయ్య, సీపీఐ కార్యకర్తలు దేవరింటి రామాంజనేయులు, గంగాధర, పిన్నదరి నారాయణ, యేసురత్నం, సత్తెప్ప, శివారెడ్డి, ఆంజనేయులు, ఓబులేసు, కేశవరెడ్డి, సత్యమయ్య పాల్గొన్నారు.

పుట్టపర్తి టౌన్: సీపీఐ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఆ పార్టీ నాయకులు గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించా రు. సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ మాట్లాడారు. నాయకులు ఆంజనేయులు, మహేం ద్ర, చంద్రశేఖర్‌రెడ్డి, వినోద్, అరుణ్, జయలక్ష్మి, షేక్షావలి పాల్గొన్నారు.

నల్లమాడ: భారతీయ కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలోని సీపీఐ కాలనీలో మండల కార్యదర్శి వల్లిపి వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చంద్ర, మండల కార్యదర్శి వెంకటరమణ పాల్గొన్నారు.

తాడిమర్రి: పేదల పక్షాన పోరాటాలు చేసిన ఏకైక పార్టీ సీపీఐ అని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బీసాని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.గురువారం ధర్మవరంలో జరిగిన ర్యాలీకి వెళ్లారు. నాయకులు చౌడప్ప, రాముడు, రామకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా కాశీనాయన ఆరాధన


లక్ష్మీనరసింహ, అన్నపూర్ణేశ్వరి, కాశినాయన


పూజల్లో పాల్గొన్న భక్తులు

బత్తలపల్లి: మాల్యవంతం సమీపంలోని మహాగణపతి, అన్నపూర్ణేశ్వరి, లక్ష్మీనరసింహ సమేత కాశీనాయన ఆశ్రమంలో గురువారం 29వ ఆరాధన ఉత్సవాలను నిర్వహించారు. గురువారం దేవుళ్లకు అభిషేకాలు, అలంకరణ, పూజల అనంతరం ఉ త్సవ విగ్రహాలను ఊరేగించారు. రాత్రి 8గంటలకు జ్యోతుల ఊరేగింపు, కాశీనాయన ప్రతిమ ఊరేగించారు.

పోరుబాటను విజయవంతం చేయండి

- మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



పుట్టపర్తి: విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ శుక్రవారం పుట్టపర్తిలో నిర్వహిస్తున్న పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం 9:30 గంటలకు పుట్టపర్తి గణేష్ సర్కిల్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. విద్యుత్ కార్యాలయం వరకూ ర్యాలీ సాగుతుందన్నారు. ఎన్నికలకు ముందు కూటమి నాయకులు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అట్టర్ ఫ్లాప్ అయ్యాయని విమర్శించారు. ఎన్నికలకు ముందు కరెంటు చార్జీలు పెంచబోమని చెప్పిన కూటమి నాయకులు ఇప్పుడు మాటతప్పారన్నారు. అన్ని వర్గాల ప్రజలు పోరుబాట కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అంగన్‌వాడీ కేంద్రానికి స్వచ్ఛంద సంస్థ చేయూత


ఆటవస్తువులు, సామగ్రి అందిస్తున్న దృశ్యం

ధర్మవరం అర్బన్: అంగన్‌వాడీ కేంద్రాలను ప్లేస్కూల్ మోడల్‌గా మార్చేందుకు సంస్థ సహకారం అందిస్తోందని మిత్ర హోలిస్టిక్ హెల్త్ సొసైటీ చైర్మన్ లక్ష్మిరెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని సత్యసాయినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ఎస్‌బీఐ పాస్ ఇండియా సీఎస్ఆర్ యాక్టివిటీస్ సహకారంతో మిత్ర హోలిస్టిక్ హెల్త్ సొసైటీ చైర్మన్ లక్ష్మిరెడ్డి అంగన్‌వాడీ కేంద్రానికి ఆట వస్తువులు, బుక్స్, బాటిళ్లు, టీవీ, రైస్ కుక్కర్‌ను అందించారు. సత్యసాయినగర్ అంగన్‌వాడీ కేంద్రం టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

వీరపుత్రలను ఆదర్శంగా తీసుకుందాం

బత్తలపల్లి: ధైర్యానికి, త్యాగానికి ప్రతీకగా నిలిచిన వీరపుత్రులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ మండల కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప అన్నారు. గురువారం సంజీవపురం వద్దనున్న కేజీబీవీలో ప్రిన్సిపాల్ గుల్జార్ బేగం అధ్యక్షతన వీరబాల దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు కావేటి మల్లికార్జున, ముళ్లగూరు సురేంద్రనాయుడు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. నాయకులు వసికేరప్ప, అమర్నాథ్‌రెడ్డి, వడ్డే తిరుపతయ్య, శివలింగమయ్య, గంగాధర్, ముసుగు రామచంద్ర, తరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ ‘పోరుబాట’

ధర్మవరం: కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు..ధర్మవరంలో 'పోరుబాట' పేరుతో చేపడుతున్న నిరసన విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గురువారం ఓ ప్రకటన తెలిపారు. స్థానిక ఎస్‌బీఐ కాలనీలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి కాలేజ్ సర్కిల్ కళాజ్యోతి సర్కిల్ మీదుగా కాయగూరల మార్కెట్ వద్ద ఉన్న విద్యుత్‌శాఖ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ధర్నా చేయనున్నారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఈ ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

కదిరి టౌన్: విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ శుక్రవారం పట్టణంలోని విద్యుత్ కార్యాలయం వద్ద జరిగే పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మక్బూల్ అహ్మద్ కోరారు. ఉదయం వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి విద్యుత్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు, రైతులు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు.

చెన్నేకొత్తపల్లి: విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ శుక్రవారం రాప్తాడులో జరిగే పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామక్రిష్ణారెడ్డి గురువారం కోరారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హాజరవుతారన్నారు. మండలం నుంచి వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు, రైతులు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు.

బత్తలపల్లి: విద్యుత్ చార్జీల పెంపును వ్యతిరేకిస్తూ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో తలపెట్టిన పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, ఉపాధ్యక్షులు కోటి సురేష్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం బత్తలపల్లిలో వారు విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఆచరణ సాధ్యం కాని హామీలతో మోసం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆరు నెలల కాలంలోనే మూడు సార్లు విద్యుత్ చార్జీలను పెంచిందన్నారు. సంపద సృష్టించి ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పిన వారు ప్రజలకు ఏమీ చేయకపోగా వారి నుంచే గుంజుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో పార్టీ మండల మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, పెద్దయ్య, బండి వీరనారప్ప, ముసలప్ప, నాగభూషణ, బోయపాటి సూరి, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

ఎన్పీకుంట: విద్యుత్ ఛార్జీల పెంపుకు నిరసనగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో శుక్రవారం కదిరిలో జరిగే పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కన్వీనర్, ఎంపీటీసీ సభ్యుడు కొత్తరంగారెడ్డి కోరారు. గురువారం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పి మోసగించారన్నారు. ఉదయం 10 గంటలకు కదిరి వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద నుంచి విద్యుత్ శాఖ అధికారి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

పుట్టపర్తి టౌన్: పెంచిన విద్యుత్ బిల్లుల భారాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఈఎస్ వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం కొత్తచెరువు మండల కేంద్రంలో తహసీల్దార్ నీలకంఠారెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బ్యాళ్ల అంజి, ముత్యాలు, శంకర్‌రెడ్డి, నాగవేణి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

31న మండల సర్వసభ్య సమావేశం

బత్తలపల్లి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 31న ఉదయం 10 గంటలకు ఎంపీపీ బగ్గిరి త్రివేణి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నరసింహనాయుడు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు హాజరుకావాలని కోరారు.

రెడ్డి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా చంద్రమోహన్‌రెడ్డి

నల్లమాడ: ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని చంద్రాయునిపల్లికి చెందిన పి.చంద్రమోహన్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం అఖిల భారత రెడ్డి సంఘం అధ్యక్షుడు తలమర్ల సంజీవరెడ్డి నియామకపత్రం అందజేసినట్లు చంద్రమోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెడ్డి కులస్తుల అభివృద్ధి, సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

రామనాథపురంలో రెవెన్యూ సదస్సు

అమడగూరు: మండలంలోని రామనాథపురంలో గురువారం అధికారులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యలు ఉన్న పలువురు రైతులు దరఖాస్తు చేసుకున్నట్లు తహసీల్దార్ రామనాథరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గడిదంవారిపల్లిలో రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు.

సిమెంట్ రోడ్లు వేయించండి

ఓడీచెరువు: మండల కేంద్రంలోని బీసీ కాలనీవాసులకు సిమెంట్ రోడ్లు వేయాలని కోరుతూ రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు ఎంపీడీఓకు గురువారం వినతిపత్రం సమర్పించింది. కార్యక్రమంలో ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి మున్నా , ఏ.రామచంద్ర , బీసీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

కంప్యూటర్ బ్యాటరీ అపహరణ

ధర్మవరం రూరల్: మండలంలోని ఏలుకుంట్ల గ్రామ సచివాలయంలో కంప్యూటర్‌కు అమర్చిన బ్యాటరీని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు పంచాయతీ సెక్రటరీ చంద్ర గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

బత్తలపల్లి: మండలంలోని పోట్లమర్రి ప్రాథమిక పాఠశాల సమీపంలో గురువారం వరి పొట్టుతో వెళ్తున్న ఐచర్ వాహనం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ శివప్ప, క్లీనర్ నగేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు.